లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం 12-3-2026

## మచిలీపట్నం YJRdMS ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా ప్రారంభమైన

# 'సృజన-26' టెక్నో-కల్చరల్ ఫెస్టివల్




**మచిలీపట్నం మార్చి 11 లక్ష్యం న్యూస్**

కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని YJRdMS ఇంజినీరింగ్ కాలేజీలో "సృజన-26" టెక్నో కల్చరల్ ఈవెంట్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ ఫెస్టివల్‌లో మొదటి రోజు టెక్నికల్ ఈవెంట్స్, పేపర్ ప్రెజెంటేషన్స్, ప్రాజెక్ట్ ఇన్ఫో మరియు కోడింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 100 అప్లికేషన్లు , వాటిలో 20 కాలేజీలకు చెందిన వివిధ ప్రాంతాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకొళ్ల నారాయణరావు ,కాలేజీ ప్రాజెక్ట్జు× జూతీశీ ప్రెసిడెంట్ పివి రావు , ఆర్‌కే సంస్థ అధినేత మరియు జనసేన అభ్యర్థి బండి రామకృష్ణ, సిద్ధార్థ అకాడమీ శీట హయ్యర్ ఎడ్యుకేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ & కన్సల్టెన్సీ డైరెక్టర్ - Dr. బి. పాండు రంగారావు హాజరై విద్యార్థులను అభినందించారు.అధ్యాపకులు, విద్యార్థులు, నిర్వాహకులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతోంది.

అమరావతి లోని రాష్ట్ర సచివాలయం 5 వ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నిర్వహించిన 6 వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ పాల్గొన్న కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ గారు



# రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం



మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి పీఏసీఎస్ ద్వారా రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. పెద్దకళ్లేపల్లి పీఏసీఎస్ సభ్య రైతు అడపా ప్రకాశరావు ఇటీవల మృతి చెందగా, సంఘ సభ్యుల సంక్షేమ నిధి నుంచి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా అందచేశారు. పీఏసీఎస్ చైర్ పర్సన్ అరజా రాధిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరజా సంధ్యారాణి, పర్సన్ అనుమకొండ రాజు, సొసైటీ సీఈఓ తోట శ్రీసాయి రామానుజ అఖిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉయ్యూరులో పేకాట శిబిరంపై

## దాడి పోలీసుల అదుపులో ఏడుగురు జూదగాళ్లు

**కృష్ణాజిల్లా పోలీస్**



ఉయ్యూరు పట్టణంలోని తోట్లవల్లూరు రోడ్డులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఉయ్యూరు టౌన్ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి నిర్వహించారు. ఎస్సై లోకేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఏడుగురు జూదగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.10,000/- నగదు మరియు ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. అదేవిధంగా, వారిలో ఎవరికైనా గతంలో క్రిమినల్ కేసులు ఉన్నట్లయితే వారి మీద సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేయబడతాయని వెల్లడించారు.సామాజిక దురాచారాలైన పేకాట, కోడిపందాలు, చిత్తాట వంటి అక్రమ కార్యకలాపాల వల్ల చిన్న మరియు మధ్య తరగతి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ గారి ఆదేశాలు ఉన్నాయని ఉయ్యూరు సీఐ శ్రీ టి.వి.వి. రామారావు తెలిపారు.ఈ నేపథ్యంలో ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచుతున్నామని, ఎవరైనా పేకాట, కోడిపందాలు, చిత్తాట వంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పాస్టర్ ఇశ్రాయేలు కు రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం

### - పల్నాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ బిషప్ నందమూరి క్రిష్టర్



చిలకలూరిపేట, మార్చి -11 (లక్ష్యం న్యూస్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ కు అనుబంధంగా పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు గా నందమూరి క్రిష్టర్ పనిచేయడం జరుగుతుంది. గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం పల్నాడు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ దైవ సేవకులు పాస్టర్ కె ఇశ్రాయేలు కు పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నందమూరి క్రిష్టర్ నేతృత్వంలో రెండు వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.కార్యక్రమంలో స్థానిక ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవ.బి.దేవదాసు,కమిటీ సభ్యులు యెహోషువ,శేఖర్ పల్నాడు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలోయల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థుల ప్రతిభ



**మైలవరం, మార్చి 11: లక్ష్యం ప్రతినిధి (జే ప్రకాష్ )**

ఒంగోలులోని ఆంధ్రా కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో మార్చి 78, 2026 తేదీలలో నిర్వహించిన 15వ ఏపీ స్టేట్ సీనియర్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్2026 పోటీలలో ఎన్ .టి.ఆర్ జిల్లా జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి మూడవ స్థానం సాధించింది.ఈ జట్టులోలకి రెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం విశేషం. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరచడానికి కాలేజ్ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ విజయంపై కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.అప్పా రావు ఆనందం వ్యక్తం చేస్తూ జట్టు సభ్యులను అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయాలు సాధించడం కాలేజ్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే కళాశాల ఫీజికల్ డైరెక్టర్ డా.ఎన్ .వి.రాజ్ కుమార్ విద్యార్థులకు క్రీడలలో నిరంతరం శిక్షణ మరియు ప్రోత్సాహం అందిస్తూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని కాలేజ్ యాజమాన్యం ప్రశంసించింది. ఆయన మార్గదర్శకత్వంలోనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.జట్టు సభ్యులుగా ఆర్. సుజిత్ కుమార్ రెడ్డి (జుజజు), బి. నటరాజు, వై. అఖిల్ (వీజుజ౦), బి. వినోద్ కుమార్, ఎస్‌కే. జాన్ బాష్, ఎన్. రోహిత్ కెవిన్, ఎ. సాయి కిరణ్ రెడ్డి (జూజు), టి. అరవింద్ (×౦) తదితరులు పాల్గొని అద్భుత ప్రదర్శనతో జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ .జి.శ్రీనివాస రెడ్డి మరియు ప్రిన్సిపాల్కె.అప్పా రావు విజేతలైన జట్టును అభినందించి ట్రోఫీని అందజేశారు

## సాంకేతిక రంగంపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం..







**మైలవరం, మార్చి 11 :లక్ష్యం ప్రతినిధి,, జే ప్రకాష్ )**

డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరండా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం లో ఈ రోజు విద్యార్థులకు సాంకేతిక రంగంపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీధర్ సి.వి., మిషన్ డైరెక్టర్, AP State Quantum Mission, అమరావతి క్వాంటమ్ వ్యాలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి విపులంగా వివరించారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచంలో క్వాంటమ్ కంప్యూటింగ్ యొక్క ప్రాముఖ్యత, పరిశ్రమలలో దాని వినియోగం, అలాగే ప్రపంచ మార్కెట్‌లో దీనికి పెరుగుతున్న డిమాండ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి. రంగారావు కూడా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని సాంకేతిక రంగంలో ముందుకు రావాలని ప్రోత్సహించారు.కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఎన్. వెంకటాద్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు భవిష్యత్ టెక్నాలజీలపై అవగాహన కల్పిస్తూ విలువైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో IQAC కోఆర్డినేటర్ శ్రీమతి బి. సుభాషిణి పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు నేడు దండి మార్చ్ 2.0

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**




తహశీల్దార్ కిరణ్‌కుమార్‌కు ఆహ్వానపత్రికను అందిస్తున్న శివపార్వతి

యువతలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా గురువారం వైబ్రాట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో దండి మార్చ్ 2.0 ర్యాలీ నిర్వహించనున్నామని అందులో భాగంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్ కండే శివపార్వతి తెలిపారు. బుధవారం ఈ మేరకు తహశీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ వేణుబాబు. సిఐ తురక వెంకటరమణ తదితరులకు ఆహ్వానపత్రికలు అందించారు. ఈ సందర్భంగా శివపార్వతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటోందని , డ్రగ్స్ వినియోగంపై చైతన్యం కల్పించేందుకు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని వారు చెప్పారు. 1930లో మహాత్మా గాంధీ చేపట్టిన చారిత్రాత్మక దండి యాత్ర (ఉప్పు సత్యాగ్రహం) స్ఫూర్తితోనే ఈ దండి మార్చ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో యువతను వేధిస్తున్న సామాజిక దురాచారాలను అరికట్టేందుకు ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయని, ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# పల్లెగుంత గ్రామంలో మోడల్ స్కూల్ ప్రవేశం దరఖాస్తు సమయాన్ని ఉపయోగించుకోవాలని ఉషశ్రీ...

**గురజాల లక్ష్మణ్ న్యూస్. ఇన్చార్జి వై రామకృష్ణ.**



గురజాల ఏపీ మోడల్ ప్రిన్సిపల్ v.ఉషశ్రీ



గురజాల మండలంలోని పల్లె గుంత గ్రామంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్ లో ఈనెల 31-3-2026 వరకు ఆరో తరగతి అడ్మిషన్లు జరుగుతున్నాయని ఏపీ మోడల్ ప్రిన్సిపాల్ వి.ఉషశ్రీ తెలియజేశారు ఆమె మాట్లాడుతూ ఓ.సి. బి.సి కులాలకు చెందిన విద్యార్థులు 01- 09- 2014 నుండి 31 - 8-2016 మధ్య పుట్టి ఉండాలి. ఎస్సీ ఎస్టీ కులములకు చెందిన విద్యార్థులు 01-09-2012 నుండి 31-8-2016 మధ్య ఉండాలని ఆమె అన్నారు ఈ పరీక్షా రుసుము నెట్ బ్యాంకింగ్ ద్వారా క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ పేమెంట్ గెట్వే ద్వారా పరీక్షా రుసుము చెల్లించవలసిందిగా ఆమె తెలియజేశారు వారికి ఒక జనరల్ నెంబర్ కేటాయించబడుతుందని తెలియజేశారు ఈ నెంబర్ ఆధారంగా ఆన్లైన్ పరీక్ష రుసుము ఓసి బీసీలకు 200 రూపాయలు ఎస్సీ ఎస్టీలకు 125 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించవచ్చునని ఆమె తెలియజేశారు, ఈ పరీక్ష ఆదర్శ పాఠశాలలో 12-4-2026 ఆదివారం ఉదయం పది గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడునని ఈ ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో నుండి తెలుగు ఇంగ్లీషులో నిర్వహించబడునని తెలియజేశారు ఈ పాఠశాలలో విద్యన అభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవని ప్రిన్సిపాల్ వి.ఉమాశ్రీ తెలిపారు ఓసి బీసీల విద్యార్థులకు 35 మార్కులుఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు వచ్చి ఉండవలెనని ఆమె తెలియజేశారు అలాగే ప్రతిభ ఆధారంగానే రిజర్వేషన్ రూల్స్ ప్రకారంగా ఇవ్వబడును అన్నారు

పూర్తి వివరాల కొరకు 8639 204566 ఫోన్ చేయగలరని ప్రిన్సిపాల్ తెలియజేశార

## ప్రధాత మండలనేని చరణ్ తేజ్ కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

# శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ - విద్యార్థులు.



**చిలకలూరిపేట మార్చి - 11 (లక్ష్యం న్యూస్)**

నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు, పారిశ్రామికవేత్త,ప్రధాత మండలనేని చరణ్ తేజ (ఫిబ్రవరి 12 తేదీ బుధవారం) జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పెదనందిపాడు రోడ్డులో ఉన్న శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 160 మంది విద్యార్థినీ,విద్యార్థులకు, పరీక్ష సామాగ్రిని పట్టణ జనసేన పార్టీ జనసైనికుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులు ప్రధాత మండలినేని చరణ్ తేజకు అడ్వాన్స్ హ్యాపీ బర్త్డే టూ యు చరణ్ తేజ అన్నా, అడ్వాన్స్ హ్యాపీ బర్త్డే టూ యు చరణ్ తేజ అన్నా అంటూ తరగతి గది పెక్కటిల్లెల శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.











